…సీలు 2 అణాలు:

# జమీ… రైతు

"Za… Nellore.
(A … Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

| | | |
|---|---|---|
| సంపుటం 13 | గు… నెల్లూరు : 1—1—42 | సంచిక 1 |


ఆచార్య రం…

కథ.

# కోహినూరు

ఢిల్లీ వీధులన్నీ రక్తముతో ప్రవహిస్తున్నాయి. నాదిర్షానేన ఢిల్లీని యమలోకంగా మార్చినా అతని ప్రచండ క్రోధం ఏమాత్రంగా [illegible]గ్గలేదు. రక్తవర్షం కురిసినా ఆ క్రోధాగ్ని ఆరిపోలేదు. నాదిర్షా దర్బారులో సింహాసనం మీద కూర్చొనివున్నాడు. వానికిరుప్రక్కల [illegible] స్థులవలె వున్నాయి. కాని నేడు ధాటీ. ఢిల్లీ [illegible]తా కోసుకుంటూ వుంది. ఢిల్లీ నివాసుల [illegible] వాదాలువిని వాని సైనికుల హృదయాలు కరి[illegible]యాయి. కాని నాదిర్షా ఆగ్రహము ఆగక [illegible] వాని సేనాపతికూడా వాని చుట్టూ [illegible]కుచున్నాడు. వీరులు దయామయులు. [illegible]లు, వృద్ధులు, స్త్రీలపైన కోపము [illegible]స్తే అకుంఠితంగా తెలుసుకొంటారు. [illegible] ఢిల్లీ [illegible]

[illegible]

ఆంటే నీ చూపులనే కత్తి నుండి ఎవ్వరు తప్పి పోలేదు. అందరూ ఛచ్చారు; ఇప్పుడు ఆపీతు గుణ్ని మళ్ళీ బ్రతికించి మళ్ళీ నరికండి అని.

ఆ పద్య ప్రభావం నాదిర్షా హృదయంలో పని చేసింది. [illegible]

[illegible]

నాదిర్: "[illegible]

మంత్రి: "[illegible]

[illegible]

...rt

...RE

[illegible]

సంతోషం ఎక్కడనోమరి!

[illegible]

## MUSINGS.

# మనరాజకీయభవిష్యత్తు

★

చివరికి గాంధీమహాత్ముని Conscience-Keeper అత్మీయుల్లో ఆత్మీయుడైనరాజాజీ, సమవుగారికే పంగనామాలుపెట్టే స్థితిలోకి వచ్చాడు— Gandhian Camp గాంధీ వర్గంలో చీలిక స్పష్టంగా ఏర్పడింది.

*

జయప్రకాశనారాయణ, కెహ్రూ ఇంకా ఎందరో అటువంటివారు ఎన్నివిధాలుగానో గాంధీవాదాన్ని విమర్శిస్తే, అన్ని విమర్శలకు గాంధీజీ అహింసాప్రతిపాదనాన్ని సమగ్రమైన సమాధానంగా చేర్కొనేవారు గాంధీయులు. అహింసయొక్క శక్తిని ఏమాత్రం ఎవరు శంకించినా, అది పిల్లతనం, వివేకహీనత్వంక్రింద గాంధీయులచే పరిగణింపబడేది.

*

ఈనాటి దృశ్యమేమి? ఆ కెహ్రూ గాంధీజీని సంపూర్ణంగా సమర్థిస్తున్నాడు. రాజాజీ ఎదురు తిరుగుతున్నారు. ఇంతకన్న విచిత్రమైన మార్పు ఎక్కడ కలిగింది?

ప్రభుత్వ మూర్ఖత్వంవల్ల — గాంధీజీ పంతకోసంవల్ల — కాంగ్రెసు నాయకత్వపు వివేకహీనత్వంవల్ల.

*

ఏ దేశంలోనైనా ఒక మహోద్యమం ఒక ...

...

ప్రతిపాదితమైన (అనగా నామకార్థం) అహింసామార్గాన అవివేకపు కార్యక్రమాన్ని చేపట్టి, నాయకత్వం నవ్వులపాలైంది.

అంతకన్నా పెద్దచేటు ఇప్పుడు రాజాజీ వంటి పెద్దలు పంగనామాలు పెట్టే స్థితి వచ్చింది ... అహింసవల్లకాదు, హింసతో దేనినైనా రక్షించుకోవాలి — అని అనడం లో అర్థమేమిటి?

*

వైద్యులంతా గలిపి రోగాన్ని కుదర్చలేని ... ఎవరైనా మెరుగా, నియంతృత్వమో ... ఏమీచేయలేరు.

పోట్లాట అరుదు, ఆ స్పిరిట్ తప్పిపోయి ... మనోబలంకూడా తగ్గిపోయింది. ... ఇప్పుడు, పైగా మన

ఖద్దరు కడితే, స్వరాజ్యం ... అంటూ మహాత్ములైతే ... వారేదు! సాధ్య సాధ్యాలు ... ప్రవర్తించుకోవాలి.

అసలు నిర్మాణకార్యక్రమం అంటే ఏమిటి? ధర్మసూత్రాలు కట్టించి, అన్నదానం ... చేయడమా? అది అన్నదాన సమాజాల ... కార్యక్రమమౌతుంది.

దేశ స్వాతంత్ర్యంకోసం పోట్లాడే సంస్థకు — పోట్లాడే సైనికులను సిద్ధంచేయడం. జనసామాన్యాన్ని ... గాలించడం. పీడ్యమానులను ... ధైర్య స్థైర్యాలతో ముందుకు ... కాపాడి, పోషించి, తయారుచేయడం — ఇవన్నీ కలసి నిర్మాణకార్యక్రమం.

అనగా ఎంతమంది జనాన్ని పోరాటంలోకి చేర్చుకోగలిగితే, ఎంతమంది యువకుల్ని పోరాటానికి సిద్ధం చేయగలిగితే, అంత ఘనమైన నిర్మాణకార్యక్రమం జరిగినట్లు.

★

రెండవవాదనం అహింస. ... ప్రజ్యానికి హింసించడం ... స్వార్థంకోసం మనము ... మన కర్తవ్యమేమిటో ... ప్రకృతి శక్తి ...


మైల్డ్ సెంటెడ్
MILD SCENTED

SAKARIA

BETEL-NUT POWDER

MADE OF
BEST QUALITY NUTS
WITH EXPERT BLENDING

సాకరియా

సుగంధ వక్కపొడి

జీర్ణశక్తి నిచ్చును
SCENTED Sakaria NUT POWDER
సువాసన గలిగించును

మేలైనవక్కలు
నిపుణులగు పనివారు కలిపిన
వాసనలు,మంచి వస్తువును
వాడి ఆనందసుఖమును
అనుభవింపుడు

ప్రతిచోట యేజంట్లు కావలెను

Manufactured by
THE SAKARIA PERFUMERY DEPOT
Proprietor:-
SAIT CHOGMULJI
NELLORE

వివరములకు:- సాకరియా పెర్ఫ్యూమరీ డిపో - నెల్లూరు.


నెహ్రూ వాదము... ఇంకా ...

★

ఇప్పటికి రెండు సంవత్సరాలుగా ఇప్పుడు ... పక్షం — పక్షం — ...

★

ముస్లింలీగు ... మన ఉద్యమం ఇంతవరకూ ...

ఇదంతా ప్రవర్తించి, ...

—కొరవ 12వ పేజీలో

# పెంపుడు చిలుక ★

'సరసకవి'

మోచర్ల రామకృష్ణయ్య గారు.

" నన్నిలాగున వజ్రపంజరమునన్ బంధించినావేమిరా
యన్నా, నీ కపకారమున్ సలిపినానా నేను? నిర్బంధమిం
కెన్నాళ్లున్నది నాకు చెప్పఁగదవోయీ, మాయలోఁద్రోసి, నా
కన్నుల్ మూసిన దోసమిప్పుడయినన్ గాలింపరాదే నిన్నున్!

చిలుకల గుంపులోఁ గలసి, చెట్లవయిన్ విహరించునేను క
ర్మలవమగునట్టి యిట్టి చెఱసాల నివాసము నెట్టులోర్తు? నా
సలిపిన నేరమేమి? శుకజాతిని జన్మమునందుటేగదా,
పలువ పులుంగునో సుకవివర్ణపుదానవో నీ వెఱుంగవే!

చిత్రపువన్నె ఱెక్కలు సృజించి యొసంగెనుగాని, ప్రాణముల్
శత్రులనుండి కాచికొను సాధనమీయకపోయె బ్రహ్మ — ఏ
మాత్రము తెల్విగల్గినను మా ముకుదోప్పలు కాలకూటపున్
బాత్రలుచేసి ధాత నిరపాయపుటాయువు మాకుఁ గూర్పఁడే!

నీ వాగ్దానములెల్ల కల్లలనియున్ నీ కార్యముల్ కైతవ
ప్రావీణ్యప్రతిపాదకంబులనియున్ బ్రత్యక్షమయ్యెం జుమీ,
నీ వైతంసికవృత్తి నా హృదయమున్ భేదింపగాఁజొచ్చె, స్వే
చ్ఛావర్తిష్ణుల బంధన వ్యథలు నిచ్చల్ నీకు హర్షంబులే?"

అని వాపోయెడి శుకమున్
గనుఁగొని పంజరము చేరఁగా వచ్చి నిషాదుం
డనియెన్ మృదువాగ్వైఖరి
ననునయ విహితానుభూతి యుప్పొంగ్పడంగన్.

"ఏల జాలిని దూలెదీ నీమేలుకోఱకె
ఉంచి యున్నాఁడ నిను మోసగించుటేమి?
మురిపెములు ముద్దు లనుదిన మ్మురవణింపఁ
బ్రేమలోఁ బెంచుచున్నాఁడ, రామచిలుక!

'స్వేచ్ఛ'యని యున్మలించెదవేమి శుకమ,
ఇన్నియేండ్లైన మఱచిపోవేమి దాని,
లేదు సౌఖ్యంబు దానిలో లేశమైన,
అది విపత్కరమైన శుష్కాశయంబు.

తుంటనాల్కపులుంగువై యుంటగాని,
యీ సుఖావాప్తి రాదు నీకెన్నఁడైన,
ఇట్టి రత్నాల పంజరం బెచటఁగలదు
నీకు దొరకెనుగాక యీలోకమందు.

కండచక్కెరతిండి నీ కడుపునిండ
విసుగులేకుండ గూటిలో వేయఁగలను,
దప్పితీర్పంగలను, పాట చెప్పఁగలను
నన్ను విడిపించుకొనలనే, నంగనాచి!

పచ్చఱెక్కలపక్షుల బ్రతుకు నాకు
తెలియదని కూయుచున్నావు తులువకూఁత,
తన్నుకొనిపోవ పొంచికూర్చున్నవెన్నొ
వేటడేగలు నీకయి, పిచ్చిపిట్ట!

నీపయిఁగల మోహముచే
ఈ పగిదిన్ దాల్మిగలిగి యెల్లప్పుడు ని
న్నో పలుకులపులుఁగా, నా
యోపిన చందమునఁ బెంచుచున్నాఁడఁగదే!"

అని యిట్లాటట మాటలాడి, యమితాహ్లాదంబుపై కొన్న జా
డ నిషాదుండు నటించి పంజరకవాటంబున్ జమత్కారపుం
బనివాఁడై సడలించి సంతసమెలర్పన్ బైటికిందీసి, యు
ల్లన మీఁజేతిపయిన్ విలాసముగఁ జిల్కన్ నిల్పి పైకెత్తఁగన్.

తరణిగోళకల మురలి వ్రాలినయట్లు
దిక్కులలమి మెఱసె నొక్కమెఱుపు.
కడిఁది ప్రళయరుద్ర గర్జయో యనునట్లు
ఉసురులెగయ నుఱిమె నొక్కయుఱుము.

జడిసి నిషాదుఁడు నేలన్
బడియెన్ - జివ్వుమని చిల్క పైకెగిరి చనన్
గడియ పదంపడి, యూతఁడు
పొడఁగని నిందించె పాతిపోయిన పిట్టన్.

# యాలం నోటీసు ★ ★ ★

" యిందువలన యావన్మందికి తెలియచేయడమేమనగా నెల్లూరు మునిసిపాలిటీలోని పశువులు గొర్రెల స్లాటర్ హౌసులలో 1942.వ సంవత్సరము ఏప్రేలునెల తే 1 ది లగాయతు 1943 సంవత్సరము మార్చి నెల తే 31 ది వరకు ఫీజు వసూలుచేయు హక్కును 1942 సంవత్సరము ఫిబ్రవరినెల తే 2 ది సోమవారమునున్నూ మునిసిపల్ మార్కెట్టులో పైకాలము వరకు ఫీజువసూలుచేయు హక్కును 1942 సంవత్సరము ఫిబ్రవరినెల తే 3 ది మంగళవారమునున్నూ 1942 సంవత్సరము జనవరినెల డిస్ట్రిక్టు గెజటులో ప్రచురించబడిన షరతులకు లోబడి మునిసిపల్ ఆఫీసులో ఆయాతేదులలో సాయంత్రము 4-30 ఘంటలకు ఏలము వేయబడును. కాన పాటపెట్టదలచు కొనువారు వచ్చి పాట పెట్టవచ్చును. అందలి షరత్తుల వివరము తెలియ కోరువారు మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు పనిచేయుకాలములో వచ్చి చూచుకొనవచ్చును. "

Sanjiva Talavar,

*Commissioner.*


# వి. వి. నాయుడు & సన్సు

నెల్లూరు.

పలువిధములైన పుస్తకములు, రఫ్, గ్లేజు పేపర్సు, స్టేషనరీ సామగ్రులు అన్నియు చౌకధరలకు దొరకును.



గెల్వండి! సంక్రాంతి కానుకలు పోటీ నెం 5 ఎ.

# రూ 28,000 లు

బహుమానములు

[యీకాంపెటీ గవర్నమెంటులో రిజిష్టరు అయినది. రిజిష్టరు నెం. 374]

మొదటి బహుమానం—సీలు ఆన్సరుతో సరిగా

రైటు ఆన్సర్లు పంపినవార్కి— రూ. 20,000

రెండవ బహుమానం—మొదటి-4సంఖ్యలు రైటుగా

పంపినవార్కి— రూ. 7,000

యెక్కువ కూపనులు పంపినవార్కి— రూ. 1,000

ముగింపు తేది 17-1-42 ఫలితములు 26-1-42

1 కూపనుకు ప్రవేశరుసుము రు 0-4-0 లు

1 రూపాయికి 5 కూపనులు పంపవచ్చును.

35

| | | | | |
|---|---|---|---|---|
| | | | | |

ఈ పటిలులో 5 చిన్న గదులున్నవి. మీరు 5 మొదలు 9 వరకు గల సంఖ్యలువాడి 5 చిన్నగదులలో 5 సంఖ్యలు పూర్తిచేసిన 35 మొత్తం రావలెను. తెల్లకాగితాల మీద ఎన్ని అయినాచేసి కూపను 1-కి రు 0-4-0 లు. 5 కూపనులు రూపాయి చొ॥ మనియార్డరు ద్వారాగాని క్రాస్ చేయని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను. మనియార్డరు రశీదు కూపన్లతో జతపర్చి పంపవలెను. ప్రవేశరుసుములబట్టి బహుమానములు మార్చబడును. యీ కాంపిటీషను విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. మీరు పంపెడి కూపన్లు పోస్టులో తప్పిపోయినా చేరకపోయినను మాకు ఏట్టిబాధ్యతా లేదు. ప్రయిజులిస్టు కావలసిన యెడల అణాకాని కవరు పంపవలెను. బహుమానాల విషయమై మేనేజరుగారి తీర్పు ఖాయమైనదిగా నుండును. ఆన్సర్లు మనియార్డర్లు యీక్రింద అడ్రసుకు పంపవలెను.

నెం, 3 A సీలు ఆన్సరు

| | | | | |
|---|---|---|---|---|
| 6 | 7 | 4 | 5 | 3 |

మేనేజరు

ఇండియన్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ, (Z)

9 ఫ్రాన్సిస్ జోసఫ్‌వీధి, జి. టి. మదరాసు.

## ఒకమాట

ఈ అపిరి తిపిరి కాలంలో జన్మదిన సంచికను తలపెట్టడమే సాహసము.

కాకితంకరువు, అవ్యవధి, ఆశించిన వ్యాసాలు అందకపోవడం వల్ల అనుకున్నట్లు చేయలేకపోయినందుకు క్షమాపణ.

—సంపాదకుడు.

## రేపటిపత్రిక లేదు:

ఈదినం జన్మదినసంచిక ప్రకటించినందున రేపు (3-1-42) శుక్రవారం పత్రిక లేదు. —మేనేజరు.

జమీన్ రైతు

1-1-1942

## యుద్ధసమీక్ష

ఆపన్నసమయములో గుండె నిబ్బరము, ఆందోళన సమయములో అచంచలత్వము, క్లిష్టపరిస్థితులందు దీర్ఘాదర్శనములు, భీమసంగ్రామమున తీరనిపట్టుదల ఆంగ్లేయులకు పుట్టువుతో నలబడినవి. విజయపరంపరలందు గర్వాంధములుగానీ, అపజయ సమయములలో మనోవికల్పములుగానీ బ్రిటిషుచరిత్ర యెరుగదు. వేయేండ్ల బ్రిటిషుచరిత్ర నేటికీ ఆదర్శనీయమైంది.

వర్సేల్సు సంధిపత్రము తడిఆరకముందే గెలుపొందిన బ్రిటను సింగపూరులో నౌకాశ్రయం కట్టడానికి అంచనాలు వేస్తే, అపజయము నొందిన జర్మనీ దేశము! అహర్నిశలూ కంటి మీద రెప్పవేయక, తన తెలివితేటలంతా వినియోగింపసాగింది. వర్సేల్సు సంధినాడు జర్మనీ ఒంటరిదైననూ 1939 సెప్టెంబరు 1 తేదినాడు పోలెండుమీద బడినప్పుడు బ్రిటనుకు ఒక ఫ్రాన్సుమాత్రమే అండనునిలబడినది! జర్మనీ పంచమదళశక్తి ఇందుకు కారణం.

ఇటలీ అబిసీనియాను కబళించినాడూ, స్పెయిన్‌లో కల్లోలములు చెలరేగినాడూ, జర్మనీ యుద్ధసన్నాహములో మున్గియుండింది. తాను నోచుకొని సముద్రబలమును విడిచి, భూవిమానబలం నద్వితీయము గావించుకొన్నది.

విజయాంధులైన మిత్రమండలి వారు శాంతిదూతయగు చేంబర్లెన్ ప్రధానిని ముందుపెట్టుకొని ఆయుధ విసర్జనతో కాలము గడిపిరి. చాతల నాటి పాత పద్ధతులలో తనివిచెందిరి. కాకుంటే జర్మన్ లట్వాఫ్ నిరుపయోగము చేసిన మాగినాట్ దుర్గశ్రేణులను అజేయములని మన చర్చిల్ ప్రధాని తలయూచునా!

కలహమునకు కాలుద్రవ్వి, ఊళ్లమీద విరుచుకపడుచుండే జర్మనీ దౌర్జన్యమునకు తాళజాలక, పోలెండు దురాక్రమణకు విసిగి, ఎటో ఫ్రెంచివారి బాసట హామీగా, 1939 సెప్టెంబరు 3 తేదిన నేటిమహాసంగ్రామం ప్రారంభమైంది. పోలెండులో తూర్పుభాగమును రష్యనులు 17 దిన ఆక్రమించిననూ వార్సా చేరుటకు జర్మనీకి 28 రోజులు పట్టినది. 1940 మార్చి 13 లో ఫిన్ను - రష్యను యుద్ధముసమాప్తముచేసి, ఈజప్టుమీద జర్మనీ యుద్ధము ప్రకటించేవరకూ బ్రిటను ఊరకుండినది. జర్మనీపోవుదోవ నరికట్టతలచిందే గానీ, తాను ముందడుగు వేయదలచలేదు. లోకముదృష్టి బాల్కనులపై పునఃమరలించి, హిట్లర్ ఏప్రెల్ 9 దిన డెన్మార్కు- నార్వేలమీద ఉరికెను. మే 11 దిన హాలెండు, బెల్జియం, లగ్జంబర్గుల మీదికెత్తివచ్చెను. కర్తవ్యమును తెలుసుకోజాలని చేంబర్లెన్ తన అమాత్యపదవి వదలుకోవలసివచ్చింది.

పై మూడు రాజ్యములమీది దండయాత్రయు, చర్చిల్ నాయకత్వమును నొకరోజే జరిగినవి. జర్మను సైన్యములు చానలుద్వీపములు వశపరచుకొని ఫ్రాన్సుఉత్తరదిశ నుపక్రమించుటతో డన్కర్కునుండి బ్రిటిషుసేనలు 30దిన వెనుకకు మరలిరి. బెల్జియము తలవంచినది. జూన్ 11 దిన ఇటలీ రంగములో ప్రవేశించుటయూ, 24 దిన ఫ్రాన్సు పతనము జరుగుటయూ కలిగినది. పటేను ప్రభుత్వంతో పశ్చిమ రంగములో కొంతవ్యవధి కలిగినది.

ఏనాడో అనుకున్న ప్రాచ్య యూరోపా సమస్య యిప్పటికి తలపడినది. అదనెరిగిన రుష్యా జులై మాసములో ఎస్తోనియా, లిథూనియా, లిట్వియాలను తనలో కలుపుకున్నది. సమయము కాదని హిట్లరు తలయూచినాడు. బాల్కనులందు చిక్కులు తెచ్చిన రుమేనియా విభజన అవసరమైంది. ట్రాన్సిల్వేనియాను హంగరికి, డాబ్రూడ్జాను బల్గేరియాకును, బెసరేబియాను రష్యాకును పంచియిచ్చి రుమేనియాను బంధించిరి. యూగోస్లావియా మిత్రమండలి పక్షము సూచించినంతన కబళింపబడి విధ్వంసము చేయబడినది.

తర్వాతిరంగం అక్టోబరు 2 దిన బ్రెన్నరు ప్యాసులో నియంతద్వయం నిర్ణయించారు. తనబలము నెరుగని ముస్సొలినీ గ్రీసుమీద పడుటయును, ఆస్ట్రేలియనులుతరుమగొట్టుటయునుఇటలీబలహీనతను వెలువరచిననూ, హిట్లరుకిది తలకొట్టినట్లయ్యెను. ఏప్రిల్ 9 లో జర్మనులుటాక్‌గ్రీసు ప్రవేశించినది. 24దిన గ్రీసుపతనమైంది. సమయముకొరకు 1940 నవంబరునుంచి క్రీట్ ద్వీపములో నేచియుండిన బ్రిటిషు సైన్యములకు యాతీక్ష్ణత తగిలినది. జూన్ 3 దిన బ్రిటను క్రీట్ వదలివేసినది. కారణాంతరంచేత జర్మనీ రష్యాతో సంధిచేసుకున్ననూ, ఇరుపక్షములమధ్య సంశయములు సమసిపోలేదు. రష్యా బ్రిటనుతో రాయబారములు నలుపుతున్నదను సంశయముతో జర్మనీ జూన్ 22 తేదిన రష్యామీద పడినది. రష్యా జర్మన్ యుద్ధం నేటికిని భయంకరముగ సాగినను, ఇంతటి ఘోరమారణ రణమెప్పుడును జరిగియుండలేదు. ఇంతటి శౌర్యపరాక్రమములు మరెచ్చటను ప్రదర్శింపబడలేదు. మానవబలమును లక్ష్యము చేయని జర్మనీతుదకు శీతకాలపు మంచుగడ్డల చలిబాధలకు తలవంచినది. మానవునకు మించిన శక్తులుకొన్నిగలవని అధికారమదాంధులు తెలిసికొందురు గాక!

తనలోపములను, ఎదిరిబలమును గుర్తించిన చర్చిల్ప్రధాని దూరాలోచనలు గలవాడై చేయబడిన తప్పులను దిద్దుకొనుటకు ఇంతకాలము పట్టినది. పరపతి సంపాదించుకొనుట యొకటి. తన పాటవమునందు విశ్వాసము కలిగించుకొనుట యొకటి. యంత్రసామగ్రి సరఫరాలను సరిదిద్దుకొనుటొకటి.

ఎటులో రష్యాను జర్మను పక్షమునందుండి ప్రబలశత్రువు గావించినాడు. అమెరికాలో రూజ్వెల్టును అధ్యక్షుడుగా పునఃప్రతిష్ఠించినాడు. ఫ్రెంచి వారిలో చీలికలు గావించినాడు. ఆఫ్రికాలోని ఇటలీసామ్రాజ్యమును రూపుమాపినాడు. తలదాచుకొన చోటు లేని అబిసీనియా చక్రవర్తిని అభిషిక్తుని గావించినాడు. ఇరాకులో తలయెత్తిన రషీదాలీకి గుణపాఠం నేర్పినాడు. సిరియాలో బ్రిటనుకు పలుకుబడి సంపాదించుకున్నాడు. ఇరాన్లో జర్మన్ వాసనలేకుండ చేయగలిగినాడు. కనడా, ఇండియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికలను యంత్రనిర్మాణ కర్మాగారములుగ తయారుచేసినాడు. ఒకనాడు పలుకరించను మిత్రుడులేక, పట్టను కత్తిలేక, తినను తిండిలేక, పరపతిలేక విలకరించిన ఇంగ్లండు నేడు ఎ. బి. సి. డి. లై రష్యాను కలుపుకొని ప్రబలమైన బలముగా పరిణమించినది. ఐరోపాను సర్వస్వమును తన పదఘాతముల నణచుకొన్ననూ, హిట్లరునకు చర్చిలు సవాలు కష్టతరమైనది. ఆపత్సమయముకొరకు దాచియుంచిన జపాను స్పెయినుల్కో జపానునః ఒకరనుండి రక్షించుకొనవలసివచ్చింది. పసిఫిక్కు రణరంగమై అమెరికాను రంగములోనికి దింపింది.

> "ఇంతింతై, యినుమంతయై, మఱియు దానింతై, నభోవీథిపైనంతై, తోయదమండలాగ్రమునకల్లంతై, ప్రభారాశిపైనంతై, చంద్రునికంతయై, ధ్రువునిపైనంతై, మహర్వాటిపైనంతై, సత్యపదోన్నతం బగుచు, బ్రహ్మాండసంవర్ధియై"

లోకమును దందహ్యమానము చేయుచుండ మనము నాశము కావలసినదేనా? మానవప్రపంచము గొడ్డుపోయినదా?

ఏనాడు శాంత మహాసముద్రమున యుద్ధాగ్ని చెలరేగెనో, భారతవర్ష చిరకాల సమస్యలను పరిష్కరించు తరుణము ఆసన్నమైనదనవలయును. బ్రిటిషుపత్రికలును, రాజకీయ పక్షములును ఇండియాను తృప్తిపరచి, ఇండియా సహాయమును బరిగ్రహించుడని అమెరీ, చర్చిల్ మంత్రులను తొందరచేయుచున్నారు. అమెరికాలో విజయంచేసిన బ్రిటిషు ప్రధానికి ఇండియా సమస్యను అచటివారెరుకపరచిరని వినికిడి. మారణపరికర సహాయము వలయునేని కాంగ్రెసుతో రాజీ చేసుకోవాలి. లోకశ్రేయమును గోరువారేని శాంతిమార్గమును శిరసావహించి కాంగ్రెసు సందేశములను పరిగ్రహించాలి. ఇండియా భావి పరిణామ సమస్య పరిష్కరింపబడు తరుణమిదిగాకున్న నిక కలగాని మాట.

చర్చిల్ప్రధాని తృణమాత్రమైనా ఇండియాపట్ల సుముఖత్వంచూపకపోయె. బ్రిటిషు యుద్ధతత్వ నిరసనంగా వ్యక్తిశాసనోల్లంఘనం నిలువకుండా సాగిపోతుండే కాంగ్రెసు ఏలా ముందంజవేస్తుందో అని దేశము ఎదురుచూస్తుంటే, వర్కింగ్ కమిటీవారు బొంబాయి తీర్మానాలపై నాధారపడడములో గల అర్థమేమి! అ॥ భా॥ కాం॥ సమావేశమీ క్లిష్టతత్వాన్ని చర్చించక పోతుందా?

# 13-వ సంవత్సరం.

జమీన్ రైతు'కు 12 సంవత్సరాలుదాటి 13-వ సంవత్సరం ప్రవేశించింది. గత 12 సం॥లలో ప్రపంచం తారుమారైంది. మహత్తరసమస్య లెన్నో చిక్కులుపీడాయి కొత్తసమస్య లెన్నోచిక్కుల్లో తగుల్గొని తారుమారౌ చున్నవి. గత పన్నెండేళ్ల చరిత్ర సింహావలోకనం జేస్తే కాలవాహినిలో మనం కొన్నివేల యేళ్లు ముందుకు నడిచినట్లు తెలియగలదు.

"జమీన్ రైతు' పుట్టుక 1930 లో - ఆనాటిపరిస్థితులుగమనిస్తే స్వప్నంలాగా కనుపిస్తవి. 1930 నాటికి పత్రికాలోకానికి రైతుకోటికి చాలాదూరం. ఏ పత్రికగాని రైతుసమస్యలకు తావిచ్చిఎరుగదు. అందులో జమీన్ రైతు అజ్ఞాతవాసి. అతనికష్టాలేమిటో ప్రపంచం అసలేమెరుగదు. చెప్పు కున్నా వినేనాయకుడుగాని, ప్రచురించే పత్రికగానికన్పించలేదు. అందువల్ల విసికి వేసారి గత్యంతరంలేక ఈ పత్రికాస్థాపనకు పూనుకోవలసివచ్చింది.

వెంకటగిరిలో ప్రారంభమైన జమీన్‌దారీసమస్య రాష్ట్రప్రశ్నగాను, అఖిలభారత సమస్యగాను మారింది. ఆ నాటికి రైతుసంఘాలుగాని, ఆ ప్రశ్నల చర్చించే పత్రికలుగాని, ఆ సమస్యకై పాటుబడే నాయకులుగాని అరుదుగానుండిరి. ఈ పన్నెండేళ్లలో జరిగిన అద్భుత పరివర్తన గమనింపదగింది 1930 నాటికి ఏమూలనో దాగియున్న రైతుసమస్య యీనాటికిప్రతినాయకుని హృదయంలో తాండవిస్తున్నది. ప్రతిపత్రిక పుటలలో ప్రాధాన్యత వహిస్తున్నది.

1937 లో జరిగినఎన్నికలే ప్రపంచాన్ని కళ్లుతెరిపించినవి. పల్లెటూరికి ప్రాధాన్యత తెచ్చినవి. రైతుసమస్యలను గుర్తింపజేసినవి. ఈనాడు కవులు, గాయకులు, నాయకులు, పత్రికాధిపతులు, రైతుకష్టాల వేనోళ్ల ఉగ్గడిస్తున్నారంటే కాలం ఎంతముందుకు నడిచింది అర్థమౌతుంది.

1906 కు ముందు స్వరాజ్య శబ్దోచ్చారణకే భయపడ్డట్లు 1930 కి ముందు జమీన్‌దారీపద్ధతి రద్దుకావాలె అనడానికే భయపడ్డారు. 1931 ఆగస్టు 8, 9 తేదులలో వెంకటగిరిలో జరిగిన సభలో రంగాగారు నిర్భయంగా యీ తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు అందరు దద్దరిల్లిపోయినారు. జమీన్ రైతు సంఘ క్రీడు ఆవిధంగా మార్చినప్పుడు నాయకులే శంకించారు. ఈనాడు జమీన్‌దారీ పద్ధతిని రద్దుచేయడంకంటే మార్గాంతరం లేదని మన ఆంధ్ర వృద్ధసింహం ప్రకాశంమంత్రి గర్జించాడు. గవర్నరుపనిజేసిపోయిన ఎర్స్కిన్ ప్రభువే అంగీకరించాడు. మొన్న బెంగాలులో విచారణ జరిపిన ఫ్లౌడ్ కమిటీగూడ ఒప్పుకొన్నది. నాటికి నేటికి ఎంతకాలంమారింది దీన్ని బట్టే అర్థమౌతుంది.

1930 నాటికి ప్రధాన మంత్రిత్వాన్ని నిర్వహిస్తుండిన బొబ్బిలిప్రభుత్వం 1937 ఎన్నికల్లో రూపనామక్రియలు లేకుండా సబాంధవంగా సమిత్రకంగా అంతర్ధానమైంది. 1930 నాటికి జమీన్ రైతు సమస్యాప్రబోధకుడుగా నున్న విశ్వనాథదాసుగారు 1937 ఎన్నికలలో ఆ సమస్యను విడగొట్టవలసిన ప్రధాన మంత్రిత్వాన్ని నిర్వహించవలసివచ్చింది. ఈ జమీన్‌దారీ సమస్యే చివరకు 1935 సం॥ల ఇండియాచట్ట నిరర్థకాన్నిగూడ ఋజువుచేసింది.

కావున గత పన్నెండేళ్లలో జమీన్‌దారీసమస్య తీవ్రరూపందాల్చి చివరకు సంపూర్ణ స్వరాజ్యమంటే రైతుకూలిరాజ్యమే అనే నిర్ణయానికి తెచ్చింది. కావున్నే నేడు జమీందారీ సమస్యవంటి చిన్నచిన్న ఉద్యమాలనే సెలయేళ్లన్నీ స్వరాజ్య మహాప్రవాహంలో విలీనమై అంతర్వాహినిగా ప్రవహిస్తున్నవి.

నేటిమహాప్రచండ ఘోరయుద్ధ ప్రళయంతో ప్రపంచచిక్కు సమస్యలన్నీ విచ్ఛిన్నం కావాలనేదే ఈశ్వరసంకల్పమైతే మన సమస్యగూడా దినాల్లోనో, ఊణాల్లోను పరిష్కరింపబడక తప్పదు.

స్వాతంత్ర్య పిపాసతో బయల్వెడలిన 'జమీన్ రైతు' గతపన్నెండేళ్లుగా రైతుకోటిని సేవించి, రైతోద్యమాన్ని దోహదంజేసి. రైతుసమస్యలను పూర్ణస్వరాజ్యప్రశ్నతో మేళవించి గానంజేసింది. ఎన్నోకష్టాలను, ఎన్నోబాధలను, ఎన్నోచిక్కులను దాటుకొని ఈశ్వరకృపవల్ల, ఆంధ్రుల ఆదరాభిమానం వల్ల పన్నెండేళ్ల బాలారిష్టాలుదాటి ఈ 13-వ సంవత్సరారంభంలోవున్నది. ఈ సంవత్సరంలో భారత స్వరాజ్యప్రాప్తి చేకూరుగాక. ఈపత్రికకు దయామయుడగు సర్వేశ్వరుడు చిరాయురభ్యున్నతుల ప్రసాదించి రైతుసేవకు గొప్పఅవకాశమునిచ్చుగాక.

గత పన్నెండేళ్లలో పత్రికకు అన్నివిధాలా సాయపడ్డ మిత్రులకందరికి వందనాలు.

---

# =యశః ప్రీతి=

['సాహిత్యస్థాపక' శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు]

మ॥ త్రసరేణు ప్రసరంబు వోల్కి నస్సదై బ్రహ్మాండ కాండంబు, కా
లాసము బ్రాంబు కణంబులన్ విరిసి ప్రేలన్, వానిలో నొంట నే
దెననో మొందో యడంగియున్న నరుఁ డుద్వృత్తిన్, సతమ్మంచుఁ దా
ననవున్ బెంపున కాసచేయు; నహఁ డాహా! యెంత భ్రాంతాత్ముఁడో!

ఆసము = యశము.

శా॥ ప్రాలేయాద్రు లవెన్ని వారినిధి గర్భంబుల్ ప్రవేశించెనో
హేలన్ వార్నిధులెన్ని భూతలములై యింపొందెనో, బ్రహ్మలున్
శూలుల్ విష్ణువు లెందఱెందఱు పరాసుల్ మాయమైపోయిరో,
కాలధ్వస్తముకాని వస్తువెది? లోకశ్రీ వివేకించినన్।

చ॥ అది వెలచేడె, యెంతటి మహాత్మకునైన, విరక్తునైనఁ, గో
విదు నయినన్ స్వకీయ రుచిపిచికలందు నురూల లాఁచి, స్వ
ర్గదనని హార్షదాత్రినని కన్నుమెఱుంగును; కీర్తికాంత యా
స్పదముదెసన్ గనుంగొనని పెద్దలె ధన్యులు, లోకమాన్యులున్।

సీ॥ ధృతి స్వదేశక్షేమ దీక్ష కక్కఱనైన బెదరక యసువు లొడ్డెదవుగాక,
ఋజువృత్తిఁ బ్రజకు నేర్పింపఁ గాసికినోర్చి జిగిగల కృతులు వ్రాసెదవు గాక,
కడుపుఁ జిచ్చున డీలుపడు తోడిజనుల యంగడ నీఁగ ధనము లిచ్చెదవుగాక,
గుడులు తోఁటలు కొలంకులు గోపురము లాది సంతానములు వినిర్మింతుగాక,

తే॥ సలువు నిజ యెల్లగీర్తిప్పఁ దలఁపు దలఁగి,
భగవదాజ్ఞా ప్రకారనిర్వహణ ధిషణ,
అదియు పురుషార్థ మదియు పుణ్యమును నీకు
హృదయశుద్ధికి శాంతికిఁ బదము నదియు॥

ఉ॥ ఏను జగత్తుమంతునన నెవ్వఁడవీవు! సహస్రకోటి సం
ఖ్యానిభృతాబ్జజాండముల నట్టె సృజించి లయింపఁ జేయు న
ద్దీన శరణ్యుఁ డీశునకు దిక్కువు నీవఁటె లోకరక్షణ సం
ధానమునందు; నెంతటి వృథాభ్రమ నీ కభిమానవంచితా!॥

మ॥ మలమూత్రంబుల పొత్తిలోఁ, గ్రిమిసమిన్మధ్యంబులో, గాలు సే
తులు నట్టట్టు కదల్పరానిదశలో దుఃఖంపవే యాది; అ
చ్చెలు వూహించి స్మరించుకో మిమ్మపుడు; నాశిల్లున్ ద్రుటిన్ నీకు స్వా
ర్థల వార్థి వ్రజ సంస్తవప్రభవ మిథ్యాగర్వ సంరంభముల్॥—

---

# 1942 సంవత్సర ఫలము

## కొటకము - యుద్ధభయము

—: మొదలి రామకృష్ణ సిద్ధాన్తిగారు

1942 ఆంగ్లసంవత్సరములో విశేషభాగము, చిత్రభాను సంవత్సరము:—

1942 జనవరి మొదలు మే మాసం లే 10 తే వరకు గురువు వృషభమందున్నవాడు. అంతవరకు శని అంగారకునితోడను, గురునితోడను కలిసియున్నవాడు. అనగా ఫిబ్రవరి 25 వరకు అంగారకునితోడను, మే 10 వరకు గురునితోడను, సంబంధమున్నది. ఇది అనుకూల కాలముకాదు.

శ్లో॥ యదార సౌరీసుర రాజమంత్రి
యుక్యేకరాశౌ సముపస్థితే వా,
అవంతి లంకాపురివస్య దేశే
క్షుధాభయం శస్త్రభయం వరాణాం॥

అనికలదు. కావున మే మాసము సగమువరకు లంక (సిలోను) ఉజ్జయినుల మధ్యస్థమైన హిందూదేశమున ఆకలిభయము, యుద్ధభయము కలుగునని శైల్యోకావ్యయము ప్రకృత స్థితియును కనుగుణముగనున్నది.

ఇందులో మార్చి ఏప్రెలు సగమువరకు, శని కుజ గురువులు వృషభమందున్నవారు. ఇది విశేషముగ దుర్బలకాలము.

ఈకాలములో కొటకము, శస్త్రభయము దేశమున కలుగుటకాని, దానిభయముకాని కలుగవచ్చును.

గురు పరివారవశమున అక్టోబరులో కటకరాశిని ప్రవేశించును. అదిమొదలు పైదుష్టశక్తులు తగ్గవలసియున్నవి.

భగవంతుడు రాగల కష్ట సుఖములను స్వప్నకమున, గ్రహచారములవలన సూచించును. శాస్త్రవిశ్వాసయుకుల మానవులు దోషశాంతికై దైవారాధనలచేతను, కౌరుషవంతులు ఉపాయముల చేతను, కోపమునుండి (కష్టమునుండి) తప్పించుకొనుచుందురు.

ప్రజ్ఞాసమన్వితు, లుభయవిధులను పెరక్వైచ్చి ఈప్సితమును పొందుదురు.

లోకకల్యాణ మగుగాకయని మదీయాశయము.

# 4-వ వారం

# ప్రతిభావారి: పార్వతీ కల్యాణం ★

★

ఈదిగువ కేంద్రాల్లో

నాలుగో వారం

దిగ్విజయంగా జరుగుతూంది.

పెళ్లి పార్వతీపరమేశ్వరుల పెళ్లి కళ్లార చూడండి.

బెజవాడ ............ శ్రీదుర్గాకళామందిరం.
బందరు ............ బృందావనటాకీస్.
గుంటూరు ............ సరస్వతీ టాకీస్.
రాజమండ్రీ ............ జయాటాకీస్.
తెనాలి ............ సత్యనారాయణటాకీస్.
కాకినాడ ............ మెజస్టిక్ సినిమా.
విశాఖపట్నం ............ సెలెక్టు టాకీస్.
విజయనగరం ............ శ్రీకృష్ణ సినిమా.
ఏలూరు ............ పాండురంగ టాకీస్.

★

తారాగణం:
శాంతకుమారి
వెంకటగిరి
ఘంటసాల రాధాకృష్ణయ్య
సుబ్బారావు
సత్యనారాయణ
గాదేపల్లి శ్రీనివాసరావు

★

డైరెక్టరు :
జి. బలరామయ్య

★

మ్యూజిక్ :
రామచంద్రరావు



*Sole Distributors:* **FAMOUS TALKIES,** NELLORE.





## లివర్ ★

### ద్రౌపది లివర్ క్యూర్

బిడ్డలకు లీవరు స్ప్లీను వ్యాధులు ఎంత ముదిరియున్నా నమ్మకంగా త్వరలో నివారించుచున్నది యీ మందు.

ద్రౌపది డ్రగ్ డిపో,
19 అధ్యక్షుంవారివీధి, నెల్లూరు.


### కుష్టు బొల్లి : వగైరా

కుష్టు, బొల్లి మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు
వి. రెడ్డి, గోపాలపురం  తూ॥ గో॥జిల్లా

## డాక్టర్ సి. ఎ. కె. చార్య

### పల్లు స్పెషలిష్టు

బృందావనం,
నెల్లూరు.



ఆంధ్రదేశమునందు వాడిన పరీక్షించి, సాధ్యా సాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘ వ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0
టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

## పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లు చేతులు క్షీణించిపోయినా సరే!

ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. కొంవి ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.



### జమీన్ రైతు పత్రిక

సంవత్సరం చందా రు 4-0-0
అర్థ సంవత్సరానికి 2-4-0

## వద్దనే పనులు

———

బస్సుల్లో కండక్టర్లు ఆర్డినరీ సీటులో కూర్చోవడం తప్పు.

★

సినిమాహాల్లో ఆడవాళ్ళకేటాయించిన డబ్బు యిచ్చినవాళ్లు చూస్తుంటే డబ్బు ఇవ్వనివాళ్లు దూర్తూ నిలబడి గోలచేయడం తప్పు.

★

ఒకపని చేసిపెడతానని ఆఫీసర్లు యేళ్లపర్యంతం తినుమట్టూ త్రిప్పుకోడం తప్పు.

★

కాఫీహోటళ్లలో కప్పుల్లో వేళులుకడగడం తప్పు.

★

గాంధిగారిక్కి మాటఇచ్చి ఆయన చెప్పిన ప్రకారం మరలమరల సత్యాగ్రహం చేయకుండా ఒకసారి పోయివచ్చి లెక్క సర్దానని కూర్చోడం తప్పు.

★

ఆస్పత్రులలో డాక్టర్లు రోగులను విచారిస్తుండేటప్పుడు అనవసరంగా యేమీ పనిలేకుండా మిక్కిలి తాత్సారంగా మాట్లాడే సరిగపంచధారి పెద్దమనిషి తప్పు.

★

నెల్లూర్లో రోడ్లమధ్య నడుస్తూ వచ్చేపోయ్యే బండ్లక్రిందబడి చేసిపోని అపవాదాలు అబండ్ల వాళ్లమీద వేయడం, చేర కల్పబట్టినదిచే పెద్దమనుష్యులది తప్పు.

★

ఇతరులు ఒక అరణా ఇచ్చి ఒక న్యూస్ పేపరు కొనుక్కొని చదువుకుంటూవుంటే వాళ్ళ వెనుక - మాటను - ప్రక్క - కాళ్లక్రింద నుండి చదువుతోని వార్తాపత్రికలను చంపడం తప్పు.

—సారథి.


## ప్రభాత

ప్రధమ చికిత్సాలయం

మధుమేహవ్యాధులు, మూలవ్యాధులు, లూటీలు, చెర్మివ్యాధులు, మేహగ్రంథులు, రాజరణములు. పొడలు, శూలలు మొదలగు సర్వవ్యాధులు గ్యారంటీగా కుదుర్చబడును. వ్యాధి కుదిరిన తరువాతిరం డబ్బు ఇవ్వవచ్చును.

కె. మునిసుబ్రహ్మణ్యం.
ట్రంకురోడ్డు - నెల్లూరు.

War or No War - You Have to Win!
Thousand People Won - whynot You?

Pongal Prizes ముగింపు తేది 16-1-42

**RS, 36000** నేడే గెలవండి

మొదటి బహుమతి రు. 16,000 రెండో బహుమతి రు. 10,000
మూడో బహుమతి రు. 5,000 నాల్గో బహుమతి రు. 5,000

మినర్వా కాంపిటేషన్ గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 849 పోటీ నెం. 2.

చతురాలు మణియార్డర్లు 16-1-42 తేదీవరకూడా పంపవచ్చును. ఫలితములు 23-1-42.

42

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఈ చతురములో 3 నుండి 18 వరకు గల సంఖ్యలను అడ్డంగా, నిలువుగా, మూలగా కూడిన 42 రావలయును. ఒకసారి వాడిన సంఖ్య మళ్లీ వేయకూడదు

ప్రవేశరుసుము ఒక చతురమునకు 4 అణాలు.

3 చతురములకు 8 అణాలు.

లోగడ కీ సొల్యూషన్

38

| | | | |
|---|---|---|---|
| 8 | 16 | 5 | 11 |
| 13 | 3 | 14 | 8 |
| 10 | 4 | 17 | 7 |
| 9 | 15 | 2 | 12 |

రూల్సు:— పైన ప్రకటించిన రీతుప్రకారం తెల్లకాగితంమీద ఎన్నిచతురాలైనా వేసి పంపవచ్చును. డబ్బు మణియార్డరుద్వారాగాని, పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపవచ్చును. మణియార్డరు రశీదు మీరు పంపే చతురాలతో తప్పక పంపవలయును. మీ అడ్రసు వ్రాసిన అణాకాని కవరుకూడ గె. పొందినవారి ఫలితాలుకోసం పంపవలయును. వచ్చినటువంటి బహుమానాలు సరిపంచుడును. మేనేజరు తీర్పు ఖాయమైనది. కట్టుబడవలసినదిగా వుండును.

ఈ వరకు మీరు అన్నియు కలకత్తా కమ్మర్షియల్ ఇన్స్యూరెన్సు బ్యాంకులో మద్రాసులో వుంచితిమి. ఈ అన్నరును సరిగవున్న ప్రతివారికి మొదటిబహుమతి 1, 2 తప్పులు గలిగినవున్న 2, 3, బహుమతులు హెచ్చినచతురాలకు నాల్గోబహుమతి సమానంగ పంచబడును.

మీ చతురాలు - క్రింది అడ్రసుకు పంపండి.

మినర్వా కాంపిటేషన్ (గవర్నమెంటు రిజిష్టర్డు) Z. N.
370, మింటుస్ట్రీటు, సాహుకార్పేటపోస్టు : : మద్రాసు.

కొనేటప్పుడు ట్రేడు మార్కు గమనింపుడు

జామాఆయిల్

వివిధరకముల నొప్పులకును, బాధలకును.
అన్నిచోట్ల అమ్మబడును.

అమర్‌చెంద్, శోభాచెంద్ P.T. మదరాసు.

1942 మార్చి 16 ☆

సూర్యప్రభ వార్షిక సంచిక

ఎన్నో పేజీలు, అర్ధచిత్రాలు, ఉత్తమ వ్యాసాలు, వైద్యవిషయాలు, సినిమా సంగతులతో, కవికుమారుల రచనలతో కలకలలాడుతూ వుంటుంది.

ప్రకటనదారులు త్వరపడండి. ఏజంట్లు ముందుగా ప్రతులకు వ్రాయండి.

*Wanted Agents and Advertisements for "Surya Prabha"*

సంచిక 2 అణాలు

పూర్తి వివరాలకు: సూర్యప్రభ,
58 గోవిందప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

★

JABCO
PRODUCTS.
The Pride of India.

They Combine
the Highest Quality
with the Lowest Prices.

★

★

ఓంపోనా

మరిన్ని యౌవనము
క్రొత్త రక్తమును
ధాతువును
పురుషత్వమును
నొసగును

★

AGENTS:

రాజం అండు కో,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

505 రత్నా స్నో

శాస్త్రోక్తముగా తయారు చేయబడినది.
సువాసనగలది.
ముఖమునందలి మొటిమలను మాన్పి, రమణీయమైన తేజస్సులో, మనోహరమైన సువాసన కలిగించును. ఒక్కసారి వుపయోగించిన మీకే అనుభవమగును.
అన్ని షాపులలోను దొరుకును.




Manufacturers:.RATNA TOILET WORKS:
169, Govindappa Naick St., G. T. Madras.

మావద్ద అన్ని రకముల డామా కల్లు; క్రిప్ హేర్ దొరుకును.

గురుగుహ ఫార్మసి, మద్రాసు
(ఆయుర్వేద పండిత కె. సుబ్బయశాస్త్రి)
వారిచే శాస్త్రప్రకారము తయారుకాబడిన

దంతచూర్ణము

పొట్లము 1-కి 0—0—6
(ఆసవములు - అరిష్టములు - చూర్ణములు వగైరాలలో సహా)
దొరుకుచోటు: నాదం & మూర్తి, ఏజంట్లు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

కథ :

# కోహినూరు

(జీవ పేజీ కొరవ)

సంధిషరతులన్నీ పూర్తి అయ్యాయి. కేవలం ఒకటే కోరిక. సంతకాలకుముందు కిరీటాలు మార్చుకోవాలి. అది జరగకుంటే సంధిలేదు. కాబట్టి "మా కిరీటము తీసుకోండి" అని తన కిరీటాన్ని రెండుచేతులతో ఈ ... పాదు అందించాడు నాదిర్షా. మహమ్మదుషా చేతులు గడగడ వణికాయి. మోసం జరిగిందనుకున్నాడు. ఇంకేంగతి – ప్రయాణం లేదు, శక్తిలేదు, ఏమీలేదు; తిరస్కారానికి తావులేదు. తన కిరీటాన్ని మెల్లగాతీసి యిచ్చాడు. ఒక్క చిరునవ్వు నవ్వాడు. ఆ చిరునవ్వులో అశాంత ప్రాణాన్ని తీసిఇస్తున్నా వుండును.

*

నాదిర్‌షా కోండలు-గుట్టలు-నదులుదాటుకొని అగణిత సంపత్తిని వెంటపెట్టుకొని ఇరాన్ వెళ్లిపోతున్నాడు. 'కోహినూరు' మణిని అలంకరించుకొని సింహాసనంమీద కూర్చుంటే – సభంతా దిగ్భ్రమ చెందిపోతుంది. ఈ ఊహాలోకంలో వున్నాడు నాదిర్‌షా.

నాదిర్‌షా ఇరాన్ చేరేటప్పటికి – అంతకుముందు చెలరేగివుండిన శత్రువులగుండెల్లో రాయిపడింది. విద్రోహులను అణచుటకు వెళ్లినపుడు నాదిర్‌షా కుమారుడు (యువరాజు) కొన్ని పర్యాయములు పరాజయం పొందేడు. వినా – విగ్రహగణాలు ఇప్పుడు రాలేకపోయాయి. ఇదంతా – 'కోహినూరు' ప్రభావమే ననుకున్నాడు నాదిర్‌షా.

యువరాజు శత్రువులనువంచి విజయుడై వచ్చాడు. ప్రజల సంతోషానికి మేర లేదు. నాదిర్‌షా ఆనందానికి అంతులేదు. నగరమంతా మంగళగానమే. దర్బారు అలంకరించారు. కవిప్రముఖులు పద్యాలు పాడుచున్నారు. ...

... అలంకరించారు.
... పట్టాభిషేకం.
... శాలు కురుస్తు...
... యువరాజు
...చింది. ఢిల్లీలో
... నాదిర్‌షా కళ్ల...
...తున్నాయి –

...ద్దు ప్రేలినవి.
...మైంది. పెదు...
...దులు చెవుల్లో
...లో యువ...

మొండలువరికిన ... పడ్డాడు. ...త్తిమీద కిరీటం నాదిర్‌షా కాళ్ల...రు పడింది.

...ంతకులను పట్టుకోండి అన్నాడు నాదిర్‌...ంటనే. హంతకులు ఆత్మహత్య చేసికు..., శవాలు పట్టుబడ్డవి. నాదిర్‌షా ... సంహారపట్టాభిషేక పిశాచాలు ... ఆశలన్నీ అంతరించాయి.

—హిందీనుండి.

# ఒక నవ్వు

...యుడు:- ఇన్‌క్రాప్ అంటే, ... చేయంగా, అందరికి సహాయపడే ...

అయితే మంచివాడవే! ... ఇన్‌క్రాప్ ధరించ... ఆ మనుష్యుడు అంటేనా, అండీ!

---

...రిముల...
...దినముల...
...శారీర...
పెద్ద సీసా...

రతియందు శీఘ్రస్ఖలనము మాన్పుట ... స్త్రీవశ్యము చేయు అమోఘౌషధము. వీర్యస్తంభనము ... చేయును. ఈమందు పూర్వం నవాబులు మహారాజులు ... కన్న వాళ్లురేట్లు సంసారసుఖమొసగును.

అద్భుతమైన శక్తినిచ్చు మాత్రలు రూ. 3-0-0 ఐవిూంశారులకు ప్రత్యే...

## రతిరంజన్ తయిలము

రతిరంజన్ తైలము అతిహంగశ్యమున్నను ... పోగొట్టుకొనిన వారు, వృద్ధులును పైన పూత గావాడిన సంసారసుఖ మనుభవించకేయును. వెల సీసాకు 5-0-0 ... వి. పి. చార్జి వేరు. (ఉత్తర ప్రత్యుత్తరములు బహు రహస్యంగా వుంచబడును) ... ప్రతి...

**అమృతరత్నాకర ఫార్మసి,**
నెం. 58, గోవిందప్ప నాయకన్‌వీధి, జి. టి మద్రాసు.
సలహానిచ్చు డాక్టర్, డి. అప్పారావు, యల్. ఐ. ఎం. సైటాల్టి & టాన్సిల్సు, స్పెషలిస్టు.

---

## డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

**ఆరోగ్యసుధ**
సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మా. 4-0-0

**స్త్రీ సుధ**
స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

**ఆనందసుధ**
బలహీనత, సమస్త వ్యాధులకు 8 డా॥ 2-8-0

**ప్రదరామృతము**
స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ 4-0-0

**ప్రమేహ సుధ**
సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

**రత్నసుధ**
చర్మవ్యాధులకు, రక్త వ్యాధులకు 60 మా॥ 4-0-0

**...సుధ**
గర్భిణీస్త్రీల ...లకు 60 మా॥ 4-0-0

**సర్వసుధ**
పుష్టిహీనము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకనూ శాస్త్రీయమగు సమస్తా...వ్యాధి... ములను, ఆయుర్వేదయోగకరములకు వైద్యగ్రంథములను దొరకగలవు. కేట్లాగు ఉచితం.

---

## Wanted.

ఈ క్రింది ఊర్లలో ... పత్రికలు అమ్ముటకు ఏజంట్లు కావలెను.


1. బెజవాడ 2. పార్వతీపురం
3. గుడివాడ 4. ఏలూరు.

—మేనేజరు : ...

---

# టాన్‌సినాల్

రి జి ష్ట ర్డు




మాత్రల లో ... పొల్యూషన్ ... వున్నాయి ... ఈ ఔషధము 5 సంవత్సరములు పరిశోధన చేసి ... మందులషాపుల్లో పెట్టుటకు ముందు 5000 కేసులు ... గొంతుకలో పెరుగు కండలు, గొంతు నొప్పి, ... దగ్గు, గొంతు బొంగురుపోవుట యితర సమస్త గొంతు వ్యాధులకు దివ్యౌషధము.

20 దినములకు మాత్రలు, పొల్యూషన్‌తో రూ. 5—0—0
40 దినములకు ,, ,, రూ. 9—0—0

అన్ని మందులషాపుల్లో దొరకును. (వి. పి. చార్జీలు ప్రత్యేకం).

**టాన్‌సినాల్ లేబరేటరీ**
58, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు.

సలహా నిచ్చువారు: డా॥ డి. అప్పారావు, యల్. ఐ. యమ్. (రిజిష్టర్డు) టాన్‌సిల్సు స్పెషలిస్టు.

గమనిక:- రోగులు ముఖ్యముగా గొంతును పరీక్ష చేయించుకొని వెంటనే మా స్పెషల్ చికిత్స చేయించుకోవలయును.

---

# 1000

"శాస్త్రములందు ... సుఖపడేవారలు" —శ్రీకృష్ణభగవానులు.

## మంది లాభం పొందారు.

... "కనిపెట్ట బడినది" ... మందుల షాపుల్లో, ... వ్యాపారం, ... లాభిస్తున్నది. ... ఆరోగ్యాన్ని చేస్తుంది. ... స్త్రీల ... వెల రు 1-8-0 ... వి. పి. ఛార్జీలు ... వి. పి. ఛార్జీలు ...

నేడే తెప్పించి మహాత్మ్యం చూడండి.

*Sole Distributors:*
**The Minerva Com...tition ...**
370 Mint St., Sowcarpet P. O ...

# విడుదల!

...జేశ్వరరావు, చలం
ముంజులూరి, శాంత
వెంకటరంగం, విజయ
లక్ష్మి య్య చౌదరి, ఘటక్
పరబ్రహ్మశాస్త్రి, రమాదేవి
రమామణి



డైరెక్టరు. యస్ ... వి. యస్. రామారావు

...బ్యూటర్సు, సర్కార్సుకు:
హేమలతా పిక్చర్సు.
...ఆఫీస్... జి. టి. మదరాసు.

దత్తమండలాలకు:
న్యూటాకీ డిస్ట్రిబ్యూటర్సు.
నెల్లూరు.

నైజాంన్సుకు:
ది దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు
హైదరా...

...nd Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandu-ari St, Nellore.